APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 17 సంచిక 265 బుధవారం 14 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ

బలహీన వర్గాలకి అధికారం రావడం ఇష్టపడని గొడ్డలి పార్టీ: మంత్రి ఆనం



7లో

## రాకా' వల్లే ఆఫర్లన్నీ వదిలేస్తుందా..?



8లో



విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో దర్శనానికి విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

### ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు

# చంద్రబాబు-విజయ్ భేటీ

-గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చ

-చెన్నై తాగునీటి అవసరాలు తీర్చాలని కోరిన తమిళనాడు సీఎం



**అమరావతి,నీలగిరి వార్త**

విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం

మిగతా 2లో




2లో

### పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు

# గుడ్ న్యూస్

రూ.204 కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త చెప్పింది. పోస్ట్ మెట్రిక్యులేషన్ విద్యార్థులకు రూ. 204.40 కోట్ల స్కాలర్‌షిప్ నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్కాలర్‌షిప్ వివరాలను సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు.2026--27 విద్యా సంవత్సరానికి గానూ.. 32,976 మంది విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం

మిగతా 2లో

### త్వరలో కొత్తగా 22

# డయాలసిస్ కేంద్రాలు



2లో

- సేవల విస్తృతికి ప్రభుత్వ ప్రాధాన్యం
- 2025-26లో డయాలసిస్ సేవలకు రూ.197.88 కోట్లు వ్యయం
- ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.90.09 కోట్ల విలువైన సేవలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్



పున్నమి ఘాట్‌లో ఒకే వేదికపై పాల్గొన్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

### డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు

# 'స్త్రీనిధి' భారీ ఊతం

- 48 గంటల్లోనే రు. 3 లక్షల వరకు రుణం
- 3 లక్షల లోపు ఉన్న పీఎంఎఫ్ఎంఇ సబ్సిడీ లోన్స్ ఇప్పుడు స్త్రీ నిధి ద్వారా మంజూరు
- మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- 11 % వడ్డీకే రూ.3 లక్షల స్త్రీనిధి రుణాలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మిగతా 2లో



**అమరావతి, నీలగిరి వార్త**

ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా 'స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్' ద్వారా ప్రత్యేక మహిళా పారిశ్రామికవేత్తల రుణ పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి స్వయం సహాయక సంఘం మహిళకు రూ.3 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తామని, ఒక్కో స్వయం సహాయక సంఘం నుంచి గరిష్టంగా ముగ్గురి చొప్పున అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. 48 గంటల్లోనే రుణం మంజూరు అవుతుందని, వడ్డీ యేడాదికి 11 % మాత్రమే అని మంత్రి తెలిపారు.



2లో

### క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్

# నిర్మాణానికి శంకుస్థాపన

- 47 అంతస్తులు.. 206 మీటర్ల ఎత్తుతో టీ1, టీ2 టవర్ల నిర్మాణం
- 11 ఎకరాల్లో 37.48 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు
- ట్విన్ టవర్స్ అందుబాటులోకి వస్తే 25 వేల మందికి ఉపాధి
- మంత్రి నారాయణ

### గ్రామీణాభివృద్ధికి రహదారుల

# బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మిగతా 2లో



**అమరావతి, నీలగిరి వార్త**

గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి

### మడ అడవుల సంరక్షణతోనే మానవమనుగడ కు భరోసా



- ప్రకృతి సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- వృక్ష సంపద పరిరక్షణకు వాల్టా చట్టం పటిష్టంగా అమలు చేస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నాగబాబు

2లో

## ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు

# చంద్రబాబు-విజయ్ భేటీ

ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

## క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం టెక్నాలజీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా మరో కీలక అడుగు పడింది. ఉద్దండరాయునిపాలెంలోని క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్స్ (టీ1, టీ2) నిర్మాణానికి రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కనే 11 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ రెండు టవర్లు అమరావతికి తలమానికంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. క్వాంటం వ్యాలీలోని మొత్తం 50 ఎకరాల విస్తీర్ణంలో భాగంగా 11 ఎకరాల్లో ట్విన్ టవర్స్ నిర్మాణం చేపట్టనున్నారు. టీ1, టీ2 టవర్లను ఒక్కొక్కటి 47 అంతస్తులతో, 206 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నారు. ఈ రెండు టవర్లలో కలిపి మొత్తం 37,48,847 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణం ఉండనుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు అవసరమైన సదుపాయాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక కార్యాలయ ప్రాంగణాలను (రెడీ టు ఫ్యూచర్ వర్క్ స్పేస్‌లు) ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

**క్వాంటం వ్యాలీలో మొత్తం 8 టవర్లు:**

క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. తాజాగా శంకుస్థాపన చేసిన ట్విన్ టవర్స్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సుమారు 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు.

## విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్

విజయవాడ, కృష్ణమ్మ పరవళ్లు తొక్కే పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలకు మంగళవారం ప్రత్యేక కళ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రతిభతో పున్నమి ఘాట్ సందడిగా మారింది. ముఖ్యమంత్రులు ఇద్దరూ ఒకే వేదికపైకి రావడంతో అభిమానులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు విజయవాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు.తమిళనాడు సీఎం దళపతి విజయ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనడం, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఆహ్వానం పలికి, అపారమైన అభిమానాన్ని చూపించిన విజయవాడ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నదుల అనుసంధానంపై చర్చించేందుకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ విజయవాడ.. మీ అభిమానానికి, నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూవిజయవాడ ఉత్సవ్‌కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విజయ్ సాధించిన విజయమని పేర్కొన్నారు.

రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఏదైనా సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పాటు భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, కావేరి ఐదు నదులను అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్‌కు దళపతి విజయ్ రావడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, శారీరక పరిమితులు ప్రతిభకు అడ్డంకి కావని కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా నిరూపించారని ప్రశంసించారు

. ఉత్సవాల్లో నిర్వహించిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్‌తో పాటు ఆధ్యాత్మికత కూడా సమాజానికి అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వల్లరామయ్య, కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభి, తేజస్వి, టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్.హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉంది. భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నాం.

**పల్లె పండుగతో గ్రామీణ రహదారుల అభివృద్ధి:**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాల కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశాం. ఆ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం. వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు 161 డొంక రోడ్ల నిర్మాణానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, రైతులు, విద్యార్థులు, స్థానిక ప్రజల ప్రయాణ ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం:

సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరగా ఈ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు, అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అదేవిధంగా, తాగునీటి సమస్యను ప్రస్తావించగా ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద ఇప్పటికే రూ.72 కోట్లతో 391 సింగిల్ విలేజ్ స్కీమ్‌ను ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు.

## డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు 'స్త్రీనిధి' భారీ ఊతం

డిజిటల్, బయోమెట్రిక్ ప్రక్రియతో పాటు 2024-25 నుంచి 8 అక్టోబర్ 2026 వరకు సుమారు 17.96 లక్షల మంది మహిళలకు రూ.14,467.12 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రూ.4,443.13 కోట్లు వసూలు కాగా గ్రామ సంస్థల కోసం రూ.6 కోట్ల విలువైన 30,000 బయోమెట్రిక్ పరికరాల పంపిణీ చేశామన్నారు. 98% తో ఆదర్శవంతమైన రికవరీ రేటు కూడా నమోదైందని మంత్రి స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జి రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.17 లక్షలకు, గ్రామ సంస్థల పరిమితిని రూ.1.50 కోట్లకు పెంచామన్నారు. పిల్లల చదువులు, వివాహాలకు 4% వడ్డీ రాయితీతో విద్యా, వివాహ రుణాలు మంజూరు చేయడంతో పాటు పీఎంఎఫ్ఎంఇ పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ రుణాలు, గిరిజన ప్రాంతాల మహిళలకు ప్రత్యేక స్వల్పకాలిక రుణాలు అందిస్తామన్నారు. 2026-27 సంవత్సరపు ఆర్థిక లక్ష్యంలో ఏకంగా రూ.3,000 కోట్లను కేవలం మహిళా పారిశ్రామికవేత్తల రుణాల కోసమే కేటాయించినట్టు మంత్రి పేర్కొన్నారు. రుణగ్రహీత మరణిస్తే కుటుంబానికి ఆసరాగా లోన్ ప్రొటెక్షన్, ప్రమాదవశాత్తు మరణ సహాయ పథకం వర్తిస్తుందన్నారు. మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, డిజిటల్ ఆర్థిక భాగస్వామ్యానికి 'స్త్రీనిధి'ని ఒక ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## త్వరలో కొత్తగా 22 డయాలసిస్ కేంద్రాలు

అమరావతి,మూత్రపిండాల(కిడ్నీ) వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం (పీఎంఎన్‌డీపీ) కింద కొత్తగా మరో 22 కేంద్రాలు త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రోగుల అవసరాలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో పిఎంఎన్‌డిపి కింద 61 కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. వీటికి అదనంగా కొత్తగా రానున్న 22 కేంద్రాల(మొత్తం 83) ద్వారా ఉచిత డయాలసిస్ (రక్తశుద్ధి) సేవలు పేదలకు మరింత చేరువ అవుతాయని వెల్లడించారు. ఇవి కాకుండా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 170 కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ రెండు పథకాల కింద ఉచితంగా అందించే డయాలసిస్ సేవల నిమిత్తం 2025-26లో రూ.197.88 కోట్లు వరకు వ్యయమైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇటీవలి వరకు రూ.90.09 కోట్ల విలువైన డయాలసిస్ సేవల్ని పేద రోగులు పొందారు.

**ఇప్పటివరకు 14 కొత్త కేంద్రాలు:**

ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం కింద రాష్ట్రంలో 2019కు ముందు 28 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. 2019--24 మధ్య 19 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. 2024--25 నుంచి మరో 14 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా ఇప్పుడు 22 కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటిల్లో పలు కేంద్రాల ఏర్పాటులో న్యాయస్థానంలో విచారణ వంటి కారణాలతో జాప్యం జరిగింది. మొత్తం ఈ 22 కేంద్రాలను రోగులకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క డయాలసిస్‌కు ప్రభుత్వం రూ.999 చొప్పున వ్యయం చేయనుంది. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒక్కో డయాలసిస్ సెషన్‌కు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు ఖర్చవుతుంది. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి నెలకు నాలుగైదు సార్లు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తశుద్ధి సేవలు అందుబాటులో ఉండటం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తుంది.

**22 కేంద్రాలు..**

పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలో పీలేరు ఏరియా ఆసుపత్రి, వైఎస్సార్ కడప జిల్లాలో జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి, మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. కృష్ణా జిల్లాలో గన్నవరం సామాజిక ఆసుపత్రి, గుడివాడ ఏరియా ఆసుపత్రి, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బాపట్ల జిల్లాలో అద్దంకి, తిరుపతి జిల్లాలో రైల్వేకోడూరు, సత్యవేడు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## మడ అడవుల సంరక్షణతోనే మానవ మనుగడకు భరోసా

అమరావతి, మడ అడవుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణకే కాకుండా, మానవ మనుగడకు కూడా అత్యంత కీలకమని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నాగబాబు పేర్కొన్నారు. ఒకప్పుడు పొయ్యిలో కట్టెల కోసం మడ అడవులను విచ్చలవిడిగా నరికివేసి, సహజంగా ఏర్పడిన విలువైన వృక్ష సంపదను నాశనం చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన సంపదను కాపాడుకోవాల్సింది పోయి, దానిని ధ్వంసం చేయడం ద్వారా మన వినాశనాన్ని మనమే కొని తెచ్చుకున్నామన్నారు. మడ అడవులను సంరక్షిస్తే అవి భవిష్యత్తులో మనకు గొప్ప జీవనాధారంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. మంగళవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని సంఘమేశ్వరంలో మడ అడవుల పునరుద్ధరణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. 100 హెక్టార్ల విస్తీర్ణంలో మూడు లక్షల మడ మొక్కలను నాటే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో నాగబాబు స్వయంగా మొక్కలు నాటి, మడ అడవుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెట్లను నరికివేయాలంటే అనేక ఆంక్షలు ఉంటాయి. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలోనూ వృక్ష సంపద పరిరక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో కొన్ని లోపాలు ఉన్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు త్వరలోనే వాల్టా చట్టాన్ని మరింత క్రియాశీలంగా అమలు చేస్తాం.

**మొక్క విలువ వెలకట్టలేనిది:**

ఒక్కో మొక్క పర్యావరణానికి అందించే ప్రయోజనాలు వెలకట్టలేనివి. అయినప్పటికీ మన చుట్టూ ఉన్న చెట్లను, విలువైన మడ అడవులను నరికివేస్తూ ప్రకృతి సంపదను నాశనం చేస్తున్నా పట్టించుకోకపోవడం ఆందోళనకరం. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, వృక్ష సంపదను కాపాడేందుకు ముందుకు రావాలి. మనం చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి. ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత.

**భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత:**

ఇల్లు నచ్చకపోతే మరో ఇంటికి మారవచ్చు. ఊరు నచ్చకపోతే మరో ఊరికి వెళ్లవచ్చు. దేశం నచ్చకపోతే మరో దేశానికి వెళ్లిపోవచ్చు. అనుకూలంగా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవడం ఒక్కటే మార్గం.

## పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు గుడ్ న్యూస్

ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ నిధుల్లో.. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.101.44 కోట్లు విడుదల చేయగా.. కేంద్ర ప్రభుత్వం రూ.102.96 కోట్లు విడుదల చేసిందన్నారు. మొత్తంగా రూ. 204.40 కోట్లు విడుదల అయినట్లు మంత్రి లక్ష్మణ్ వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ నిధులు ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తామని.. ఆర్థిక కారణాల వల్ల ఏ విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే కడుపులో శిశువు మరణించింది

## సూపర్డెంట్, వైద్యులతో బాధిత కుటుంబ సభ్యులు వాగ్వాదాం, ఆరోపణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బాన్స్వాడ మాత శిశు ఆరోగ్య కేంద్రం లో వైద్యులపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి నిర్లక్ష్యం వల్ల ఎంతోమందికి అన్యాయం చోటు చేసుకుంటుంది. రెండు నెలల క్రితం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విషయంలో వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్ని మంది బాలింతలు అస్వస్థకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో ఇద్దరు మహిళలు కిడ్నీ చెడిపోయి డయాలసిస్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వైద్యుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ వైద్యుల్లో మార్పు కనిపించడం లేదు. 9 నెలల గర్భిణీ బాన్సువాడ మాత శిశు ఆరోగ్య కేంద్రానికి కాన్పు కోసం వస్తే కాన్పు చేయకుండా బాగానే ఉంది ఇప్పుడు కాన్పు కాదు అంటూ ఇంటికి పంపించింది ఓ వైద్యురాలు. ఇంటికి పోయేసరికి మళ్ళీ, ఆమె నొప్పులతో బాధపడుతుండగా ఆమెను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే కడుపులోనే శిశువు చనిపోయినట్లు ప్రైవేటు వైద్యులు వెల్లడించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల కడుపులోనే శిశువు మరణించిందంటూ బాధిత కుటుంబ సభ్యులు వైద్యులపై తీవ్రంగా మండిపడ్డారు ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది.

బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామానికి చెందిన ఓ గర్భిణి కడుపు నొప్పితో బాధపడుతుండగా మాత శిశు ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అయితే, అక్కడి వైద్యురాలు ప్రాథమికంగా పరిశీలించి అంతా బాగుందని చెప్పారు. ఎలాంటి నిర్ధారణ పరీక్షలు చేయకుండానే సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే ఉంచి, ఆపై ఇంటికి పంపించివేశారు.

కానీ, ఆమెకు కడుపు నొప్పి తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ గర్భిణిని పరీక్షించిన వైద్యులు.. శిశువు అప్పటికే కడుపులోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితురాలి బంధువులు మంగళవారం బాన్సువాడ



ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, సదరు వైద్యురాలితో తీవ్ర వాగ్వాదానికి దిగారు. విధుల్లో ఘోర నిర్లక్ష్యం వహించిన సదరు వైద్యురాలిపై పూర్తి స్థాయి విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని గర్భిణి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మాతా శిశు ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ శ్రీనివాస్ వివరణ కోరడానికి ఫోన్లో ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

# ముల్కనూర్ సహకార పరపతి సంఘం సభ్యులకు బోనస్ అందజేత



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ అక్టోబర్ 13) : ఆసియా ఖండంలో వాణిజ్య రంగంలో ప్రసిద్ధిగాంచి భారతదేశంలో రెండవ స్థానాన్ని నిలిచిన రైతుల కు గుర్తింపు తెచ్చిన ముల్కనూర్ సహకార పరపతి సంఘం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మంగళవారం రోజున సహకార పరపతి సంఘం ముల్కనూర్ సభ్యులు 458 31 లక్షల 74 వేల 900 రూపాయలు సభ్యులకు అందజేశారని సంఘం అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రేమ్ రెడ్డి జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి ప్రకటనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ శ్రీనివాస్ బ్యాంక్ అధికారులు మేకల శ్రీకాంత్ దొంతర వేణి హరిప్రసాద్ పాల్గొన్నారు ప్రతి సంవత్సరం దసరా కానుకగా సహకార సంఘం నుండి రైతన్నలకు లాభాల పెట్టుబడి భాగంగా సహకర పరపతి సంఘము నుండి సహాయ సహకారాలు అందిస్తున్న సంఘానికి ముల్కనూర్ రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు

# గుండా మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తాం



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మందమర్రి పట్టణంలోని ఏ.ఐ.టి.యూ.సి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గుండా మల్లేష్ ఆరోవ వర్ధంతిని పురస్కరించుకొని మల్లేష్ చిత్ర పటం వద్ద ఘన నివాళులు అర్పించారు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా సీ.పీ.ఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అంకితం చేశారని అన్నారు. కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన మహానేత అంటూ ప్రజల జీవితాల్లో వెలుగుల కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. ఎర్రజెండా ఆశయాల కోసం, శ్రమజీవుల విముక్తి కోసం ఆయన సాగించిన పోరాటం నేటి, రేపటి తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం, ప్రజల పక్షాన నిలిచి ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయడమే కామ్రేడ్ గుండా మల్లేష్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపిఐ నాయకులు ఆర్ వెంకన్న, ఆంటోనీ, దినేష్, రసూల్, జక్కన బోయిన సమేందర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బీజేపీ మహిళా మోర్చా కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి:
కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ఆదేశాల మేరకు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పావని కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సి.హెచ్. పావని మాట్లాడుతూ ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయనీ, మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు గ్రామగ్రామాన వివరించి మహిళలను అన్ని రంగాలలో ముందుకు వచ్చేలా నూతన కార్యవర్గం ఉంటుందని, పార్టీ కి అనుబంధంగా పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను మహిళలకు వివరించడం లో కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు.



భారతీయ జనతా పార్టీ
కామారెడ్డి జిల్లా
మహిళా మోర్చా జిల్లా కమిటీ - 2026
BHARATIYA JANATA PARTY
KAMAREDDY DISTRICT
MAHILA MORCHA DISTRICT COMMITTEE - 2026

సి.హెచ్. పావని రెడ్డి
మహిళా మోర్చా అధ్యక్షురాలు
కామారెడ్డి జిల్లా
9182311950

Date : 12-10-2026

పత్రికా ప్రకటన

బిజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్నరాజులు గారి ఆదేశాల మేరకు బిజేపీ మహిళా మోర్చా కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.

| S.No | Designation | Name | Area | Mobile Number |
|---|---|---|---|---|
| 1 | Vice President | Harika | Machareddy | 95052 47352 |
| 2 | Vice President | Sujatha | Yellareddy | 70327 50881 |
| 3 | Vice President | Renuka Goud | Banswada | 99632 25672 |
| 4 | General Secretary | Rathod Sunitha | Bichkunda | 94900 70605 |
| 5 | General Secretary | Vinoda | Kamareddy | 85008 3559 |
| 6 | Secretary | Vennela | Kamareddy | 91330 88235 |
| 7 | Secretary | Kavitha | Kamareddy | 90101 60573 |
| 8 | Secretary | Rajitha | Yellareddy | 99123 98202 |
| 9 | Secretary | Aishwarya | Banswada | 77939 6678 |
| 10 | Treasurer | Sushila | Kamareddy | 94925 64835 |
| 11 | Media Convener | Sujatha | Domakonda | 99511 6654 |
| 12 | Social Media Convener | Sunanda | Yellareddy | 94914 63005 |
| 13 | IT Convener | Ankitha | Banswada | 72869 13596 |
| 14 | Office Secretary | Lakshmi | Kamareddy | 73866 11413 |
| 15 | Convener | Swaroopa | Kamareddy | 99490 82688 |
| 16 | Policy & Research Convener | Savitha | Jukkal | 90101 60573 |
| 17 | Minority Convener | Vijaya Lakshmi | Banswada | 96666 17722 |
| 18 | District Executive Member | I. Jayamma | Kamareddy | 93904 10850 |
| 19 | District Executive Member | Prameela | Kamareddy | 70360 79350 |
| 20 | District Executive Member | Shwetha | Kamareddy | 94415 26064 |
| 21 | District Executive Member | Swapna | Kamareddy | 81258 43554 |
| 22 | District Executive Member | Lakshmi | Kamareddy | 70936 45909 |

ఈ యొక్క నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయి.

సి.హెచ్. పావని రెడ్డి

# బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు అక్టోబర్ 16న లక్కీడ్రా

## 90 దరఖాస్తులు స్వీకరణ

## జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 12వ తేదీన ముగిసిందని జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. బార్ కేటాయింపు ప్రక్రియను ఈ నెల 16వ తేదీన ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు అధికారులు జారీ చేసిన రసీదులతో అదే రోజు ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని ప్రధాన సమావేశ మందిరానికి హాజరు కావాలని జిల్లా ఆబ్కారీ అధికారి సూచించారు.

# స్వచ్ఛమైన పరిసరాలు ఆనంద నిలయాలు - జిఎం రాధాకృష్ణ..




నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి: సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం 6 లో భాగంగా మందమర్రి ఏరియాలోని కేకే-2 బంగ్లా ప్రాంగణంలో శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేకె-2 బంగ్లాస్ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఇతర చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు. జిఎం రాధాకృష్ణ స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేస్తూ ఉద్యోగులకు, అధికారులకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మనమందరం ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించడం, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం చాలా అవసరం అన్నారు. మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, అన్ని విభాగాలు, కార్యాలయాలు, నివాస ప్రాంతాల్లో ఈ ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ చివరి నాటికి మందమర్రి ఏరియాలోని అన్ని ప్రాంతాలను పర్యావరణ హితంగా తీర్చిదిద్దాలని, పాత రికార్డుల తొలగింపు మరియు స్క్రాప్ పారవేత పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి, ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఏ.ఎస్.ఓ, మురళి, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి నవీన్, డీ.జీఎం సివిల్ మదీనా భాష, పర్చేస్ అధికారి బాబు, ఐ.టీ డీ.వై మేనేజర్ రవి, సీనియర్ పి.ఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల పరిచయ, ప్రచార కార్యక్రమం మందమర్రిలో నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు ప్రకటన ద్వారా తెలిపారు. దసరా పండగ పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక లక్సెట్టిపేట్, కోడిమ్యాల, హైదరాబాద్, భువనగిరి, మహబూబాబాద్, కరీంనగర్, హుజురాబాద్ కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగిశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. దశ అంటే పది అని, ర అంటే నశింప జేయడం అర్థం అని ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింప జేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండుగ యొక్క అర్థం అని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. ఆరు కమిటీలు, అరవై మంది సభ్యులతో మందమర్రి మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోందని అన్నారు. లక్షెట్టిపేట్, కొడిమ్యాల అధ్యక్షులు, సభ్యులు ఆర్.రాజు, రాకేష్, నాగిరెడ్డి, రవి, వేణు, రాజు, సత్యం, సందిప్, ప్రసాద్, సతీష్, నరెందర్, ఉమమ్మ, సునీత, నాగమణి, రవలి, రష్మిత, సాహిత్, అణు తేజ్, ఆదిత్య, రూపక్, శివాష్ణ, తదితరులు ప్రచారంలో పాల్గొనట్లు పేర్కొన్నారు.

# కుంకుమ పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జిల్లా కేంద్రం లోని వైద్యనాథ్ కాలనీలో నెలకొల్పిన సింహాసనేశ్వరి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 3వ రోజైన మంగళ వారం అమ్మ వారిని అన్నపూర్ణ దేవి అవతారంలో అలంకరించి దూప,దీప, నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ వాసులందరూ కలిసి అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుజని,సునీత,కావ్య,రజిత శ్రేయ,విజయ,ఉమా,సరిత, వనిత,దేవక్క,కాలనీ వాసులు,మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



భారతీయ జనతా పార్టీ
తెలంగాణ రాష్ట్రం
BHARATIYA JANATA PARTY
OBC MORCHA KAMAREDDY DIST COMMITTEE - 2026

పత్రిక ప్రకటన

తేదీ : 12-10-2026

బిజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్న రాజులు గారి ఆదేశాల మేరకు ఓబీసీ మోర్చా (OBC Morcha) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.

| S.No | Designation | Name | Assembly | Mobile Number |
|---|---|---|---|---|
| 1 | VICE-PRESIDENT | Anand Rao | Kamareddy | 9491007212 |
| 2 | VICE-PRESIDENT | Kadala Sathish | Yellareddy | 9603949121 |
| 3 | VICE-PRESIDENT | Hanmandlu | Jukkal | 9951476415 |
| 4 | VICE-PRESIDENT | S Naveen | Yellareddy | 6304015009 |
| 5 | GENERAL SECRETARY | Chikatla Raju | Banswada | 7396447244 |
| 6 | GENERAL SECRETARY | Yadaram Santhosh | Kamareddy | 9032678467 |
| 7 | SECRETARY | Laxman | Kamareddy | 8886320094 |
| 8 | SECRETARY | Mahesh Goud | Jukkal | 9652355486 |
| 9 | SECRETARY | Balaiah | Yellareddy | 9492001433 |
| 10 | SECRETARY | Naresh | Banswada | 9963190051 |
| 11 | TREASURER | Kasarla Rajalingam | Kamareddy | 9848887850 |
| 12 | MEDIA CONVENER | Ramesh Goud | Kamareddy | 9490222281 |
| 13 | SOCIAL MEDIA CONVENER | Ambrish | Kamareddy | 9440821637 |
| 14 | SOCIAL MEDIA CO-CONVENER | Manthi Narsimlu | Kamareddy | 7702196437 |
| 15 | IT CONVENER | Chitkawar Maipal | Kamareddy | 6306619506 |
| 16 | OFFICE SECRETARY | Neeli Siddu | Kamareddy | 7288844312 |
| 17 | TOUR & MONITORING CONVENER | Ravindar | Kamareddy | 9848521058 |
| 18 | POLICY & RESEARCH CONVENER | Rajendar | Kamareddy | 9848532842 |
| 19 | MANN KI BAAT CONVENER | Uday Kumar | Yellareddy | 9705640567 |
| 20 | MANN KI BAAT CO-CONVENER | Shivaji Rao | Yellareddy | 9441861736 |
| 21 | LEGAL CELL CONVENER | Ganghadhar Advocate | Kamareddy | 9030909480 |
| 22 | DISTRICT EXECUTIVE MEMBER | Akula Lingam | Yellareddy | 7977007609 |
| 23 | DISTRICT EXECUTIVE MEMBER | Venkata Ramulu | Banswada | 9849253037 |
| 24 | DISTRICT EXECUTIVE MEMBER | Shivakumar | Kamareddy | 9505816783 |
| 25 | DISTRICT EXECUTIVE MEMBER | Nagaraju | Jukkal | 8008886143 |
| 26 | DISTRICT EXECUTIVE MEMBER | Balramulu | - | 9550536480 |
| 27 | DISTRICT EXECUTIVE MEMBER | Ramesh Deshai | Jukkal | 8008506024 |
| 28 | DISTRICT EXECUTIVE MEMBER | Vadla Sidda Ramulu | Yellareddy | 9866330992 |
| 29 | DISTRICT EXECUTIVE MEMBER | A Kishan | Yellareddy | 9493511023 |
| 30 | DISTRICT EXECUTIVE MEMBER | Bakki Balaraju | Kamareddy | 9949902142 |
| 31 | DISTRICT EXECUTIVE MEMBER | Mangali Narsimlu | Kamareddy | 7721037170 |

ఈ యొక్క నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయి.

Nakka Ravindar
9553854669
OBC Morcha Kamareddy Dist President.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని పై విధంగా ఎన్నుకోవడం జరిగిందని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నక్క రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నక్క రవీందర్ మాట్లాడుతూ ఓబీసీ వర్గాల అభ్యున్నతి కోసం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి నుండి ఓబీసీ మోర్చాను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో కామారెడ్డి లో మాట ఇచ్చి తప్పిన బీసీ డిక్లరేషన్ పై కామారెడ్డి కేంద్రంగా ఉద్యమానికి కార్యాచరణ చేస్తామని అన్నారు. బీసీ లకు న్యాయంగా రావలసిన హక్కుల కోసం నిరంతరం పార్టీ జండా ద్వారా ఉద్యమాలు చేస్తామని అన్నారు.

# సదాశివనగర్ మండలంలో ఆహార భద్రతా అధికారి ఆకస్మిక తనిఖీలు

**గడువు ముగిసిన ఆహార ఉత్పత్తుల తొలగింపు**

**నిబంధనలు పాటించని వ్యాపారులకు నోటీసులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మంగళవారం పలు చిల్లర దుకాణాలు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తు లను గుర్తించి, వాటిని వెంటనే తొలగించి పారవేయించారు. నాణ్య తపై అనుమానం ఉన్న పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. అలాగే, ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం అవసరమైన ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు సంస్థలను గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతా అధికారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా నమోదు కలిగి ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యంఎ ఆహార భద్రతా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎల్ ని నో తో పొంచి ఉన్న కరువు.

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్**



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త, మన రాష్ట్రంలో వర్షాలు ఆశించిన మేర లేకపోవడంతో చెరువులు కుంటలు ఈ అక్టోబర్ మాసంలోనే వెలవెలబోతున్నాయి.. మానేరు రిజర్వాయర్. డెడ్ స్టోరేజ్ లోకి వెళ్ళింది. రైతులు వేసిన పత్తి పంట మిర్చి పంట వరి పొలం తో సహా అన్ని పంటలు ఎండిపోయయాని..ఈరోజు మీడియాతో మాట్లాడుతూ బిజెపి జిల్లా అధికార ప్రతినిది ఊగిలే సుధాకర్ పటేల్ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో కూడా 30 టీఎంసీలకు మించి నీరు లేదు తీవ్రమైన నీటి ఎద్దడి రాష్ట్రంలో నెలకొన్న. ఈ కాంగ్రెస్ మొద్దు ప్రభుత్వం నిద్రలేస్తాలేదు. రాబోయే వేసవిలో ప్రజలకు తీవ్రమైన కరువు రానుంది పంటల సంగతి పక్కన పెడితే తాగడానికి కూడా ఇబ్బందులు వచ్చే ప్రమాదం నెలకొంది. పశువులు జంతువులు నీరు లేక చనిపోయే ప్రమాదం ఉంది. పరిస్థితులను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను సన్నద్ధం చేయడంలో ఘోరంగా విఫలమైందని.. పటేల్ అన్నారు.. ప్రజలే ఈ పరిస్థితులను గ్రహించి ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలని. నీరు వృధా కాకుండా జాగ్రత్త వహించాలని. రాబోయే వేసవిలో తాగడానికి ఇబ్బంది లేకుండా ఉండాలంటే ప్రజలందరూ ఇప్పటినుండి జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఒక ప్రకటనలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ ప్రజలకు సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు ప్రజలకు ముందస్తు ప్రణాళికలు ఇవ్వాలని సుధాకర్ పటేల్ .కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

# అన్నదానం వేయి యజ్ఞాల పుణ్యఫలితం

**శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి**

**ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద వితరణ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల ఈ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయం కల్కి ఆలయంలో 2016 నుండి ప్రతి మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు తెలియజేయడం జరిగింది.

మంగళవారం రోజున ఆలయంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,డాక్టర్ బాలు మాట్లాడుతూ వేలాదిమందికి ఆకలిని తీర్చే మహా యజ్ఞంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వేయి యజ్ఞాల పుణ్యఫలితం అన్న ప్రసాద వితరణతో కలుగుతుందని దాతలు ఈ కార్యక్రమానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల పుట్టినరోజు,పెళ్లి రోజు సందర్భంగా అన్నదానానికి దాతలు ముందుకు రావాలని అన్నారు అన్నదానం చేయాలనుకునే దాతలు 9849601438 నెంబర్ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఎర్రం నారాయణ,కొమిరిశెట్టి దిగంబర్,ఎర్రం వినోద్, ప్రభాకర్,స్వరూప,అద్విక్ సాయి,సాయి అద్విత లు పాల్గొనడం జరిగింది.

# పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు

**అక్టోబర్ 21న పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వెల్లడి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కామారెడ్డి జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడంతో పాటు, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం వారు చేసిన ప్రాణత్యాగాలను స్మరించుకోనున్నట్లు పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, విద్యార్థులు, యువతలో పోలీసు శాఖ సేవలు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించేలా అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, పోలీస్ అమరవీరుల కుటుంబాల పరామర్శ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల భద్రతలో పోలీసుల పాత్రను ప్రజలకు వివరించనున్నారు. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రధాన కూడళ్లలో అమరవీరుల సంస్మరణ బ్యానర్లను ఏర్పాటు చేయనున్నారు.

వ్యాసరచన పోటీలు

విద్యార్థులు, పోలీసు అధికారులు తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీల్లో పాల్గొనవచ్చు. ఒక్కో వ్యాసం 500 పదాలకు మించకూడదు.

కేటగిరీ--1: ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు

1. సైబర్ నేరాల నివారణలో పోలీసుల, పౌరుల పాత్ర.
2. మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండగలరు?

కేటగిరీ--2: డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు

1. సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.
2. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర.

పోలీసు అధికారులకు వ్యాసరచన పోటీలు

కేటగిరీ--1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు

1. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు.
2. పోలీసు అధికారుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర -- వాటికి బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకోవడం ఎలా?

కేటగిరీ--2: ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు

1. ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి.
2. పోలీసు వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం ఎలా?

ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నారు.

షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు

జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఛాయాచిత్రకారులు, వీడియో చిత్రీకరణపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పోలీసుల ప్రజాసేవలు, రహదారి భద్రత, సైబర్ నేరాల నివారణ, ప్రజా భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సహాయక చర్యలు తదితర అంశాలపై ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలను రూపొందించవచ్చు.

పోటీల్లో పాల్గొనేవారు మూడు ఛాయాచిత్రాలను సమర్పించాలి. ప్రతి ఛాయాచిత్రం 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. లఘు చిత్రం మూడు నిమిషాలకు మించకూడదు. లఘు చిత్రాన్ని పూర్తి వివరాలతో కూడిన పెన్‌డ్రైవ్‌లో సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ లఘు చిత్రాలు, మూడు ఉత్తమ ఛాయాచిత్రాలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు.

పోటీల ఎంట్రీల సమర్పణకు చివరి తేదీ: అక్టోబర్ 24

పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఛాయాచిత్రాలు, లఘు చిత్రాలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటీ కోర్ విభాగంలో రవి కుమార్‌కు ( 9963308978, 8712526113 ) అందజేయాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సూచించారు.

అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకం

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం వారు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, పోలీసుల సేవలను గుర్తిస్తూ ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మాజీ జేడీఎం శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీతో విచారణ జరిపించాలి

**రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు డిమాండ్.**

**రైతు కమిషన్ కు ఫిర్యాదు చేసిన రైతు సంఘం.**

**సానుకూలంగా స్పందించిన రైతు కమిషన్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్ కు గురైన మాజీ జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీ వారితో విచారణ జరిపించి, ఉద్యోగం నుండి పూర్తిస్థాయిలో తొలగించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజున తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి వర్గం తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నిలి కమిషన్ కార్యాలయం హైదరాబాదులో కలిసి వినతి పత్రం సమర్పించినారు.ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ 1996లో సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ (ూహీూ) గా ఆదిలాబాద్ లో ఉద్యోగ ప్రస్తానాని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ తన వాక్ చాతుర్యం తో పై అధికారుల వద్ద ప్రభుత్వం లోని పెద్దల వద్ద ఎ ప్రభుత్వం వచ్చినను తన మాటలే వినేటట్టుగాను మరొక పక్కన ఈ పలుకుబడితో తన క్రింది అధికారులను ఉద్యోగులను తన చెప్పు చేతల్లో పెట్టుకొని తన మాట వినేటటుగా పట్టు సాధించాడు అందులో భాగంగానే తన 30 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో ాణవీ,ణణవీ,జీణవీ లాంటి ఉన్నత పదవులు నిర్వహించను మూడు సంవత్సరాలు మినహా 27 సంవత్సరాల కాలం మొత్తం ఒక వరంగల్ రీజియన్ పరిధిలోనే పని చేసినారు. ఎక్కడ ఉండి పనిచేసిన ఏనుమముల వరంగల్ మార్కెట్ ను మాత్రం తన కనుసైగలతో శాసించడమే ఆయన ప్రత్యేకత. ఆయనలోని మరో ప్రత్యేకత ప్రైవేటు వ్యాపారులకు సిసిఐ వారికి అనుకూలంగా రైతులకు నష్టం కలిగే చర్యలు పరిశీలించినప్పుడు వరంగల్ మార్కెట్లో 2012 నుండి 2023 ఏప్రిల్ వరకు రైతుల గన్ని సంచులకు వ్యాపారులు చెల్లించే ఛార్జీలు సుమారు 50 నుండి 60 కోట్ల రూపాయలు వ్యాపారులు చెల్లించాల్సిన దడవాయి చార్జీలు మరో 10 కోట్ల రూపాయలైతే సిసిఐ వారు పత్తి కొనుగోలు చేసిన 2012- 13 2014 -15 సంవత్సరంలో కలిపిన మొత్తం 31,94,000 గన్నిలకు సంబంధించిన సుమారు 8 కోట్ల రూపాయలతో రైతులు నష్టపోయిన 80 కోట్ల రూపాయలు ఎవరు లాభ పడ్డారంటే అది వ్యాపారులేనని అందుకు సహకరించింది శ్రీనివాసు అనేది జగమెరిగిన సత్యం అని చందర్ రావు అన్నారు.సిసిఐ వారు రైతుల గన్ని లకు డబ్బు చెల్లించాలని రైతు సంఘం న్యాయస్థానం లో. కేసు వేస్తే ఆకేసును బూచిగా చూపుతూ మార్కెట్ లోనీ మూడు గోదాంలలో 5లక్షల గన్ని లు ఉన్నాయని గత 13 ఏండ్ల నుండి 3 గోదాం లకు. తాళాలు వేసి మార్కెట్ కమిటీ కి రెండు కోట్ల రూపాయల మేర అద్దె ఆదాయనికి గండి కొట్టిన శ్రీనివాస్ చర్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని చందర్ రావు అన్నారు.పత్తి రైతులకు మీూ అందించే క్రమంలో జజ× కొనుగోల సందర్భంగా పత్తి రైతులను కౌలు రైతులను ధృవీకరించే అధికారం మార్కెట్ అధికారులకు కట్టబెట్టిన దానిని వరంగా భావించి ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై పర్సెంట్జ్ ప్రాతిపదికన బినామీ రైతులను ధృవీకరించి వరంగల్ రీజియన్ పరిధిలో కోట్లాది రూపాయల అవినీతికి సూత్రందారి అయిన శ్రీనివాస్ ను ప్రస్తుతం ఉద్యోగం నుండి సస్పెండ్ చేసినా ప్రభుత్వం శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీతో విచారణ జరిపి ఉద్యోగం నుండి పూర్తిస్థాయిలో తొలగించాలని చందర్ రావు డిమాండ్ చేశారులిఈ విషయమై స్పందించి కమిషన్ తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు.ఈ వినతి పత్రం అందించిన వారిలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య , నార్ల చంద్రశేఖర్ , మాదం తిరుపతి పాల్గొన్నారు.

## ఎస్ డి ఎఫ్ నిధులతో 2వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా రహదారి సౌకర్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మోతిలాల్, డీఈ హన్మంత్ రావ్, టిపిఓ వినీత్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో(బొమ్మల గుడి).

**భక్తుల సౌకర్యార్థం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సౌజన్యంతో ఈ ఉండి ఏర్పాటు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ( బొమ్మల గుడి), కరీమాబాద్, వరంగల్ నందు భక్తుల సౌకర్యర్థం వ-ష్ట్రబఅసఱ దేవాలయం పేరున ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, శాయంపేట బ్రాంచ్ నందు నూతన అకౌంట్ ఏర్పాటు చేసి స్కానర్ స్టాండ్ దేవాలయం నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో దేవాలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ చైర్మన్ వగిలిశెట్టి అనిల్ కుమార్ , విక్రమ్ వరంగల్ ఆర్వో మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జె.ప్రగతి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాయంపేట్ బ్రాంచ్ మేనేజర్ అండ్ బ్రాంచ్ స్టాఫ్, ఏ.కృష్ణ కార్యనిర్వాహణాధికారి ,ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ అర్చకులు. కాపర్తి శివ శర్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మల శ్వేత, వంచనగిరి లావణ్య, టింగిలికారి నాగరాణి తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబుకు.

**రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబును ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు రొటేరియన్ సోమ వేణుగోపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ చిరంజీవి చేతన్ శౌర్యకు క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ సభ్యుడు, రొటేరియన్ తోట సంపత్‌ను, వరంగల్ జిల్లా ఫోటోగ్రఫీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రొటేరియన్ వంగరి వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ కార్యదర్శి రొటేరియన్ నాయిని అనిల్ కుమార్, జూలూరి కృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నర్ పోరాడ్ల రత్నాకర్, కుమారస్వామి, కోరే చంద్రమౌళి, కొడం రాజేందర్ సుంకనపల్లి శ్రీనివాస్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించడం, ప్రతిభావంతులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఏటీఎం దోపిడీ ఎఫెక్ట్

**నలుగురు హోంగార్డులు సస్పెన్షన్?.. ఏఎస్సై, కానిస్టేబుల్?కు ఛార్జ్?మెమో..!**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
గాంధారి మండల కేంద్రంలోని ఎస్?బీఐ ఏటీఎంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన చోరీ ఘటన జిల్లా పోలీసు శాఖను కుదిపేసింది. ఈ కేసులో విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సంబంధిత సిబ్బందిపై చర్యలకు ఆదేశించారు.
నలుగురు హోంగార్డులు.. ఏఎస్సై, కానిస్టేబుల్?
ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ.. ఏకంగా నలుగురు హోంగార్డులను సస్పెండ్ చేయడంతో పాటు, సదాశివనగర్ పోలీస్ స్టేషన్?కు చెందిన ఏఎస్సై, ఏఆర్పీసీలకు ఛార్జిమెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎం చోరీకి పాల్పడిన దొంగలు ఎక్కడి నుంచి వచ్చారు.. చోరీ తర్వాత ఎక్కడికి వెళ్లారనే దానిపై ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. కమర్షియల్ ఏరియాగా పేరున్న గాంధారి మండల కేంద్రంలోని ఎస్?బీఐ ఏటీఎంలో భారీగా చోరీ జరగడం కలకలం రేపింది. ప్రతిరోజూ కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగే గాంధారి లాంటి కమర్షియల్ ప్రాంతంలో ఏకంగా రూ. 25 లక్షల వరకు చోరీ జరిగినట్లు భావిస్తుండడంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వీలైనంత త్వరగా నిందితులను పట్టుకోవాలని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.
ఇప్పటికే సీసీ కెమెరాల ఆధారంగా ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఆ దిశగా విచారణను ముమ్మరం చేసినట్లు సమాచారం. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో ఏటీఎం చోరీ జరగడం ఇదే మొదటిసారి కావడంతో ఈ ఘటన పోలీసు శాఖకు తీరని మచ్చగా మిగిలింది. దాని ఫలితంగానే విధుల్లో నిర్లక్ష్యం వహించారన్న కారణంతో పోలీసు సిబ్బందిపై జిల్లా ఎస్పీ కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. రాత్రి పూట పెట్రోలింగ్ చేస్తూ ఆపరేషన్ కవచ్ విధుల్లో ఉండి కూడా ముగ్గురు దొంగలు స్కార్పియో వాహనంలో పోలీసుల కళ్లుగప్పి నిమిషాల వ్యవధిలో భారీ చోరీకి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల నైట్ పెట్రోలింగ్ సరిగా జరగడం లేదని, ఫలితంగా



చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్న ఆరోపణలకు ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది.
అయితే ఏటీఎం చోరీకి పాల్పడిన దుండగులు అంతర్రాష్ట్ర దొంగలుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ముఖానికి మాస్కులు మాత్రమే ధరించే దొంగలు ఈసారి పంథా మార్చి మహిళలు వేసుకునే నైటీలతో చోరీకి పాల్పడటం కలకలం రేపింది. అలాగే పోలీసులకు ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఏటీఎం మిషన్?పై స్ప్రే కొట్టి గ్యాస్ కట్టర్ ద్వారా ఏటీఎంను కొల్లగొట్టడం అంతర్ రాష్ట్ర ముఠా పనిగానే పోలీసులు భావిస్తున్నారు.

## బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి

**పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ప్రజల భాగస్వామ్యంతో జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె పలు సూచనలు చేశారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించడంతోపాటు, వేడుకలకు సంబంధించిన చిత్రాలు, దృశ్యాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినో ప్రభావాలు, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు మంజూరైన 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా అప్పగించాలని సూచించారు. పాక్షికంగా పూర్తయిన హరిత హోటళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో పెట్టుబడులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నిధుల సమీకరణ, పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా యువజన, క్రీడల శాఖ



అధికారి మరియు జిల్లా పర్యాటక అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, విద్యాసాగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎండి సోయల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. రిక నాయుడు, పారా ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్, మిర్యాల రామకృష్ణ, లక్కినేని రఘు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ, కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలి.

**బల్దియా ప్రత్యేకాధికారి/హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.**

**ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
జనాభా గణన రెండో దశను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి సంబంధిత నిబంధనలు, ప్రశ్నావళి, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బల్దియా ప్రత్యేకాధికారి/హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) ప్రధాన కార్యాలయంలో నగర పరిధి లోని ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశపై అక్టోబర్ 13, 14 తేదీల్లోనిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హూా) బ్లాకులను ఎన్యుమరేషన్ బ్లాకులుగా మార్చే విధానం, వెబ్ పోర్టల్ ద్వారా




చేపట్టాల్సిన సాంకేతిక ప్రక్రియలు, ఎన్యుమరేషన్ బ్లాకుల కేటాయింపు, జనాభా గణనలో ఎవరూ మినహాయింపునకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరిం చారు. అలాగే, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి సేకరించాల్సిన వివరాలతో పాటు మొదటిదశలో భాగం గా ఏమైనా లోపాలు సవరించడం తో పాటు ప్రశ్నావళిలోని కీలక అంశాలు, జనాభా వివరాల్లో లోపాలు లేదా వ్యత్యాసాలు ఉన్నప్పుడు వాటిని గుర్తించి సరిచేసే విధానాలపై అవగాహన కల్పించారు. కేటాయించిన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి వివరాలు సమగ్రంగా నమోదు అయ్యేలా చూడటంతో పాటు, జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సాంకేతిక వ్యవస్థను సమర్థంగా వినియోగించు కోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సెన్సస్ విభాగం హైదరాబాద్ నుండి సీహెచ్ సతీష్, జూనియర్ టెక్నికల్ సూపర్ వైజర్ ప్రశాంత్ పాల్గొని, వెబ్ పోర్టల్ వినియోగం, బ్లాకుల మార్పు లు, జనాభా వివరాల నమోదు తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీపీఓ సత్యనా రాయణ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా బల్దియా ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బొడ్డుపల్లి పీహెచ్ సి సెంటర్లో బతుకమ్మ సంబరాలు

**సామూహిక బతుకమ్మ ఆడిన వైద్య సిబ్బంది**



దేవరకొండ నీలగిరి వార్త
తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పువ్వుల పండగ బతుకమ్మ అంటూ బొడ్డుపల్లి పీహెచ్సి సెంటర్ వద్ద మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్, ఎం.ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం , ఆశాలు, స్టాఫ్ కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ మహిళలకు ఇష్టమైన పువ్వుల పండగ బతుకమ్మ తొమ్మిది రోజులు గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని పట్టణాల వరకు బతకమ్మను కులమతాలకు అతీతంగా నిర్వహించే గొప్ప పండుగ బతుకమ్మని తెలిపారు.
పిహెచ్సి పరిధిలో ఉన్న మహిళలు ఎంతో ఆనందంగా నిర్వహిం చారని తెలిపారు ఈ కార్యక్రమంలో పీహెచ్సీ పరిధిలోని మహిళలు పాల్గొన్నారు.

# కోర్టు విచారణకు హాజరు కాకుండా తిరుగుతున్న వ్యక్తి అరెస్ట్




దేవరకొండ నీలగిరి వార్త కోర్టు విచారణకు వరుసగా గైర్హాజరవుతూ చట్టం నుండి తప్పించుకు తిరుగుతున్న ఒక నిందితుడిని దేవరకొం డ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు.

ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం  నల్గొండ జిల్లా, గుండ్లపల్లి మండలం, కుందేల్‌బాయి తండాకు చెందిన కత్రావత్ బాలు (తండ్రి: హర్య) పై 2021లో దేవరకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో గుడుంబా తయారీకి సంబంధించి కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో నిందితుడి విచారణ పూర్తయి, తుది వాదనలు మరియు తీర్పు ఇచ్చే దశకు చేరుకుంది.

అయితే, శిక్ష పడుతుందనే భయంతో నిందితుడు కోర్టు వాయిదాలకు రాకుండా ఉద్దేశపూర్వకంగా వరుసగా 10 సార్లు గైర్హాజరై పరారయ్యాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన దేవరకొండ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

కోర్టు ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఎక్సైజ్ ప్రత్యేక బృందం మంగళవారం నిందితుడు కత్రావత్ బాలును పట్టుకుని అరెస్ట్ చేసింది. అరెస్ట్ సమయంలో నిందితుడి వద్ద అక్రమ మద్యం తయారీ కోసం నిల్వ ఉంచిన నల్లబెల్లాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని దేవరకొండ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ (జైలు శిక్ష) విధించినట్లు ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్  ఒక ప్రకటనలో తెలిపారు.

# చేనేత రంగంలో కర్నాటి వజ్రమ్మకు మరో అవకాశం!

**గట్టుప్పల్ నుంచి జాతీయ స్థాయికి ప్రస్థానం**

**హ్యాండ్లూమ్ బోర్డులో తెలంగాణ ప్రతినిధిగా విజయం..**

**ఈ నెల 23న ఢిల్లీలో ఆల్ ఇండియా సొసైటీ డైరెక్టర్ ఎన్నికలకు నామినేషన్...!**



గట్టుప్పల్ నీలగిరి వార్తా ప్రతినిధి, అక్టోబర్ 13 :
చేనేత రంగంలో కర్నాటి వజ్రమ్మ తనదైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆమె.. ఇటీవల జరిగిన హ్యాండ్లూమ్ బోర్డు సభ్యుల ఎన్నికల్లో తెలంగాణ ప్రతినిధిగా విజయం సాధించారు. తాజాగా జాతీయ స్థాయిలో మరో కీలక బాధ్యత చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నెల 23న ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ ఎన్నికల్లో ఆమె నామినేషన్ దాఖలు చేశారు.స్థానిక సంఘం నుంచి జాతీయ స్థాయికి..గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన కర్నాటి వజ్రమ్మ.. తాజాగా తెలంగాణ ప్రతినిధిగా హ్యాండ్లూమ్ బోర్డులో విజయం సాధించడం విశేషం. చేనేత రంగానికి సంబంధించిన వివిధ స్థాయిల్లో ప్రాతినిధ్యం వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ ఎన్నికల్లో నామినేషన్ వేయడంతో ఆమె ప్రస్థానంలో మరో కీలక ఘట్టం చోటుచేసుకోనుంది.నేతన్నల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం, నేతన్నలకు మెరుగైన అవకాశాలు కల్పించడం వంటి అంశాలు చేనేత రంగంలో ఎంతో కీలకమైనవి. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి సంస్థలో ప్రాతినిధ్యం లభిస్తే తెలంగాణ చేనేత రంగానికి సంబంధించిన అంశాలను మరింత విస్తృతంగా ప్రస్తావించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా, హ్యాండ్లూమ్ బోర్డు సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన వజ్రమ్మ.. ఇప్పుడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ బోర్డు డైరెక్టర్ ఎన్నికల్లో నామినేషన్ వేయనుండటంతో చేనేత వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

?స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం వరకు సాగిన కర్నాటి వజ్రమ్మ ప్రస్థానం.. ఇప్పుడు జాతీయ స్థాయి ఎన్నికల వైపు అడుగులు వేస్తుండటం గట్టుప్పల్ చేనేత రంగానికి ప్రాధాన్యంగా మారింది. ఈ నెల 23న ఢిల్లీలో జరిగే ఎన్నికల పరిణామాలపై చేనేత వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి

# శ్రీ భద్రకాళి శరన్నవరాత్రుల మహోత్సవంలో మూడవరోజు.

**అమ్మవారికి గాయత్రి మాత అలంకరణ సింహ వాహన సేవ, గరుడవాహన సేవలు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన తదుపరి అర్చకులు అమ్మవారిని గాయత్రిమాత గా అలంకరించారు. సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నాగాయత్ర్యాపరం మంత్రం నామాతు: పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ, సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవ లో పూజారాధనలు జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లేలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదిలకలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్రఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టి పీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి, మహిషమర్ధిని క్రమంలో



ఆరాదింపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మద ములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన నక్రమంగా కొనసాగేలా చేస్తుందని ఆలయ ప్రధా నార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు అమ్మవారి విశేష అలంకరణకు  దొంతుల ప్రభాకర్ రెడ్డి అనిత దంపతులు,  నామిరెడ్డి విక్రం రెడ్డి-చైతన్య దంపతులు  కరణం ఫణిప్రసాద్- కాంచన దంపతులు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయదాతలకు శేషవస్త్ర ములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం  మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను ఆలయ ఈ ఓ  రామల సునీత పర్యవేక్షించారు. దేవాలయమును   సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళీ సేవా నమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ అధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్  చాహత్ బాజ్పాయ్ మాడవీధుల పురోగతిని పరిశీలించారు. అనంతరం దసరా నవరాత్రులలో నిర్వహించే అమ్మవారి రథోత్సవము నిర్వహించుటకు రథమును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, కుడా ఇరిగేషన్



అధికారులు తదితరులున్నారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం  కూచి పూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి. మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎం. హన్మంతరావు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కమీషనర్ కి ఆలయ ఈ.ఓ  రామల నునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీ హన్మంతరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం నవరాత్ర విశేష హారతులు వీక్షించారు. తదుపరి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# ఉద్యమకారులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

**ఉద్యమకారుల సంఘం వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా కన్వీనర్ మరుపల్లి రవి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన ఉద్యమకారులకు రేవంత్ రెడ్డి సర్కార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా అమలు పరచకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేస్తామని వరంగల్ ఉమ్మడి జిల్లా ల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి హెచ్చరించినారు మంగళవారం రోజున వరంగల్ చౌరస్తా లో ఉద్యమకారులందరూ చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టి మరుపల్ల రవి మాట్లాడినారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో మంది ఉద్యమకారులు తమ సంపాదన కోల్పోయి తమ కుటుంబాలను మరిచిపోయి తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసిన ఉద్యమకారుల బతుకులు నేడు ఎంతో ఘోరంగా ఉందని తెలంగాణ ఉద్యమంలో జైలు జీవనం రిమాండ్ బైండోవర్లు అయినవారికి కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ఆరు గ్యారెంటీలలో పేర్కొని మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కమిటీల పేరుతో కాలయాపన  చేస్తున్నారని ఇప్పటికైనా ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తెలంగాణ ఉద్యమంలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమకారులు ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించినారు రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ కేశవరెడ్డి కమిటీ డౌన్ డౌన్ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు ఇట్టి నిరసన కార్యక్రమంలో ఉద్యమకారులు మేకల




ఎల్లయ్య, శంకేసి లింగమూర్తి, నాగవెల్లి సాంబయ్య, మట్టెడ కరుణాకర్, కెంచ ఆనంద్, భూంపల్లి జయశంకర్, ఆవునూరు లక్ష్మి, ఆడెపు రాధిక ,ఐత ప్రభాకర్, పరికిపండ్ల ఈశ్వరయ్య, మాడిశెట్టి రాజ్ కుమార్, వనం కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ ,ఇమ్మడి వీరస్వామి, పంగి విశ్వేశ్వరరావు, బస్కే రంజిత్, బోగోజు లక్ష్మణమూర్తి, మడిపోజు సంజీవ చారి తదితరులు ఉన్నారు

# శ్రీ శృంగేరి శంకరమఠంలో శారద శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆయుష్ హోమం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ నగరంలోని శ్రీనివాస కాలనీ శ్రీ శృంగేరి శంకరమఠంలో  కన్నుల పండుగగా జరుగుతున్న శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం మూడవరోజు చేరుకున్నాయి. ప్రధాన అర్చకులు శ్రీ సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ అనంతరం శ్రీ శారదాంబ విశేష  సంకల్ప పూజ, శ్రీ శారద కల్పక్త విశేష పూజ మహా మంగళహారతి జరిగాయి.. రేణిగుంట్ల కుమారస్వామి- కృష్ణకుమారి దంపతులు ఆయుష్య హోమం నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం అన్న ప్రసాద్ వితరణ జరిగింది... వరంగల్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ శారదా అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ శృంగేరి శంకర సేవా సమితి సభ్యులు దేవేందర్, కొమురయ్య, భాస్కర్, రామారావు, రవీందర్, వీ.రాజేంద్రప్రసాద్, కోనే భాస్కరరావు, మురళీధర్ రావ్, వాసవి, పద్మావతి, సంధ్యారాణి, శ్రీదేవిలు భక్తులకు సేవలందించారు. సాయంత్రం పుల్లూరు దేవేందర్ పద్మావతి దంపతుల లక్ష కుంకుమార్చన జరిగింది. అనంతరం గజ్జల రంజిత్ కుమార్ శిష్య బృందం పేరిణి నిత్య ప్రదర్శన భక్తులను అలరించింది.

# ఎఫ్‌సీఐ కాలనీలో శరన్నవరాత్రి దసరా ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్



మియాపూర్ నీలగిరి వార్త : మియాపూర్ ఎఫ్‌సీఐ కాలనీ పార్క్‌లో ఎఫ్‌సీఐ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి--దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు డా. యలమంచి ఉదయ్ కిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. యలమంచి ఉదయ్ కిరణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా ఎఫ్‌సీఐ కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు చంద్ర మౌళి, ఆనంద్, మహేందర్ తదితరులు డా. యలమంచి ఉదయ్ కిరణ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నాయుడు, నాగిరెడ్డి, గంగాధర్, సంజయ్, శరత్, కామినేని వాసు, వంశీ, నాని, అశోక్, ప్రవీణ్, రాజశేఖర్, రత్నాచారి, వినోద్, శశి తదితరులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు..

## రేపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

అమరావతి, అక్టోబర్ 13: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్ ఖరారు చేసింది. బుధవారం ఉదయం11.30 గంటలకు ఈ షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. మొత్తం మూడు దశల ఎన్నికల షెడ్యూల్‌ను ఎస్ఈసీ ఈ సందర్భంగా విడుదల చేయనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ కూడా బుధవారం విడుదల చేస్తారు. విజయ ఇప్పటికే అన్ని జిల్లాల నుంచి గెజిట్ నోటిఫికేషన్లు.. ఎన్నికల కమిషన్‌కు చేరాయి. తొలి దశలో పట్టణ స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండో దశలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు చేపట్టనున్నారు. మూడో దశలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారు. మున్సిపల్ ఎన్నికలకు గురువారం నుంచి నామినేషన్లు స్వీకరణ కార్యక్రమం చేపట్టనున్నారు.

# స్టాలిన్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

## బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ బహుమతుల పంపిణీ..

మియాపూర్ నీలగిరి వార్త .. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మియాపూర్‌లోని స్టాలిన్ నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా అలంకరించి తీసుకొచ్చిన బతుకమ్మలకు పోటీలు నిర్వహించారు. ఉత్తమంగా అలంకరించిన బతుకమ్మలకు మొదటి, రెండో, మూడో బహుమతులను అందజేశారు. అదేవిధంగా మరికొన్ని బతుకమ్మలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో మరో మూడు బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులను అందించారు. వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికీ బతుకమ్మ కానుకలను అందజేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలకు సుమారు 200 నుంచి 250 మంది మహిళలు



హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలు, సంప్రదాయ వేడుకలతో స్టాలిన్ నగర్ కాలనీ అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో స్టాలిన్ నగర్ కాలనీ పెద్దలు, యువత, ఆడపడుచులు, అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, "స్టాలిన్ నగర్ కాలనీ మహిళలు, పెద్దలు, యువతతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సంతోషాన్ని పెంపొందించవచ్చు. మియాపూర్ ప్రజలందరూ సంతోషంగా, ఐకమత్యంతో పండుగలు జరుపుకోవాలన్నదే నా ఆకాంక్ష. ప్రజలందరి సహకారం, ఆశీర్వాదాలతో మరిన్ని సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని ఆయన తెలిపారు.



# ఘనంగా సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలు..

## పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి చారి..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..
తెలంగాణ తొలి స్పీకర్, విశ్వకర్మ ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి పుట్టినరోజు సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి సిరికొండ మధుసూదనాచారి ని కలిసి శాలువాతో సత్కరించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మరియు ప్రజాసేవ మర్చిపోలేనిదని , అన్న మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కంజర్ల కృష్ణమూర్తి ఈ సందర్భంగా ఆకాంక్షించారూ

# పదేళ్ల ఆస్తి వివాదానికి తెర రాజీ మార్గంలో అన్నదమ్ములు మధ్య సయోధ్య

## స్థానిక పోలీస్‌స్టేషన్‌లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు గ్రామ పెద్దల సమక్షంలో రాజీ మార్గంలో పరిష్కారం

పెద్దకడబూరు: ఆస్తి పంపకాల విషయంలో పదేళ్లుగా కొనసాగుతున్న వివాదానికి రాజీ మార్గంలో పరిష్కారం లభించింది. స్వర్గీయ ఉప్పర ఉరుకుందప్ప కుమారులైన ఉప్పర రామలింగప్ప, ఉప్పర శివన్న, ఉప్పర చిన్న ఈరన్న మధ్య 2017 నుంచి కొనసాగుతున్న ఆస్తి వివాదంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని, అన్నదమ్ముల మధ్య సయోధ్య కుదిరేందుకు తమ వంతు కృషి చేశారు.
ఆస్తి పంపకాల విషయంలో ఏర్పడిన విభేదాలతో ఇన్నాళ్లూ కోర్టుల చుట్టూ తిరుగుతూ, ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో మొట్రు రామాంజనేయులు చొరవతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి,



వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే దిశగా చర్చలు జరిపారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదాలను పక్కనపెట్టి, పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని గ్రామ పెద్దలు సూచించారు. రాజీ మార్గమే రాజమార్గమని, కుటుంబ సభ్యుల మధ్య ఐక్యత, సఖ్యత ఉండాలని హితవు పలికారు. ఈ పంచాయతీతో ఇరుపక్షాల మధ్య సయోధ్యకు మార్గం ఏర్పడింది.
పదేళ్లుగా కొనసాగుతున్న ఆస్తి వివాదం పరిష్కారం దిశగా అడుగులు పడటంతో కుటుంబ సభ్యులు ఊరట చెందారు. పోలీస్‌స్టేషన్ వేదికగా, మొట్రు రామాంజనేయులు సమక్షంలో గ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించిన ఈ పంచాయతీ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది



# బలహీన వర్గాలకి అధికారం రావడం ఇష్టపడని గొడ్డలి పార్టీ: మంత్రి ఆనం

నెల్లూరు, అక్టోబర్ 13: రాష్ట్రంలో గొడ్డలి పార్టీకి రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై నమ్మకం లేదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏపీ హైకోర్టులో వైసీపీ మరో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. వైసీపీ చర్యలపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మంత్రి ఆనం మాట్లాడుతూ.. ప్రజలపై రప్ప రప్ప భాషతో బెదిరింపులకి పాల్పడుతున్నారని వైసీపీ నాయకులపై నిప్పులు చెరిగారు. చూడలేదని అన్నారు. బలహీన వర్గాలకి అధికారం రావడం గొడ్డలి పార్టీ వాళ్లకి ఇష్టం లేదని చెప్పారు. సీఎం చంద్రబాబు బలహీన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించారని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు అధికారం రాకుండా గొడ్డలి పార్టీ అడ్డుకుంటుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు.

# ఇండియన్ ఆర్మీకి అందిన 450 నాగాస్త్ర-1 ఆర్ డ్రోన్లు.. ఒకే దశలో అందించిన సంస్థ

భారత ఆర్మీకి మరింత బలం చేకూరనుంది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) అనే సంస్థ 450 డ్రోన్లను తయారు చేసి, ఇండియన్ ఆర్మీకి అందించింది. ఇవి నాగాస్త్ర-1ఆర్ పేరుగల కమికాజి డ్రోన్లు. అంటే, ఇవి సూసైడ్ డ్రోన్లు. ఇవి దగ్గర్లోని లక్ష్యాలపై దాడి చేసేందుకు ఉపయోగపడతాయి. వీటిని తయారు చేసిన ఎస్‌డీఏఎల్.. సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా సబ్సిడరీ సంస్థ.
ఇలా ఒక సంస్థ ఒకేసారి, ఇంత పెద్ద మొత్తంలో ఇండియన్ ఆర్మీకి డ్రోన్లు అందించడం ఇదే మొదటిసారి. అత్యవసర కొనుగోలులో భాగంగా ఇండియన్ ఆర్మీ వీటిని తయారు చేయించుకుంది. గత ఏడాది మార్చిలో ఇండియన్ ఆర్మీ వివిధ సంస్థల్ని ఈ డ్రోన్ల తయారీకి ఆహ్వానించింది. కానీ, ఎస్‌డీఏఎల్ సంస్థ మాత్రమే నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో టెండర్ దక్కించుకుంది. నాగాస్త్ర-1ఆర్ డ్రోన్లు సూసైడ్ డ్రోన్లుగా పిలుస్తారు. ఇవి తక్కువ దూరంలోని




లక్ష్యాలపై దాడి చేయగలవు. అంతేకాదు.. మధ్యలోనే అవసరమైతే తిరిగి వెనక్కి రాగలవు. అందులోనూ డ్రోన్లను సురక్షితంగా ల్యాండ్ చేయగలవు. సాధారణంగా ఒకసారి డ్రోన్లు ప్రయోగించిన తర్వాత వాటిని మధ్యలో నిలువరించడం కష్టం. వాటిని ఆపాలంటే పేల్చేయాల్సిందే. కానీ, ఇవి తమ ప్రయాణం మధ్యలో వెనక్కుతిరిగి రాగలవు. ప్రస్తుతం అనేక దేశాలు నిరంతరం యుద్ధం చేసుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో ఆయుధాల కొనుగోలు ఆర్థిక భారంగా మారింది. అందుకే, దేశీయంగా ఇలాంటివి తయారు చేయడం వల్ల తక్కువ ఖర్చుతోనే ఆయుధాల్ని తయారు చేసుకోగలుగుతున్నాం. ఇక, ఎస్‌డీఏఎల్ సంస్థ మరిన్ని ఆధునిక ఆయుధాలు తయారు చేసేందుకు సిద్ధమవుతోంది.

# రణబాలి సెన్సార్ టాక్.. ఓ క్లారిటీ వచ్చేసింది




ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. సెప్టెంబర్ చివర్లో విడుదల చేసిన 'రణబాలి' టీజర్‌లో హింస ఎక్కువగా ఉండటంతో పూర్తి సినిమాకు 'ఎ' సర్టిఫికెట్ వస్తుందని అప్పట్లో కామెంట్స్ వచ్చాయి. దీఎ: వీ్రాతీఘంష్ట్రుత్ష్ట్ర। 13 రాష్ 2026 12:15 చావీ రాష్ట్రుతీవ: రణబాలి సెన్సార్ టాక్.. ఓ క్లారిటీ వచ్చేసింది కొన్ని సినిమాల ట్రైలర్లు చూసినప్పుడు అవి థియేటర్లలో ఎంత సీరియస్ గా ఉంటాయో అనే అంచనాలు రావడం కామన్. విజయ్ దేవరకొండ 'రణబాలి' విషయంలోనూ అదే జరిగింది. బ్రిటిషర్ల దారుణాలు, కరువు పరిస్థితులు, హీరో పోరాటం.. ప్రమోషనల్ వీడియోల్లో ఇవన్నీ చాలా రా వైల్డ్ టోన్‌లో చూపించారు. దాంతో సినిమా పెద్దవాళ్లకే పరిమితమవుతుందేమో అనే సందేహం వచ్చింది. కానీ ఇప్పుడు సెన్సార్ దగ్గర నుంచి వచ్చిన టాక్ ఆ అంచనాను కొంత మార్చేలా ఉంది.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. సెప్టెంబర్ చివర్లో విడుదల చేసిన 'రణబాలి' టీజర్‌లో హింస ఎక్కువగా ఉండటంతో పూర్తి సినిమాకు 'ఎ' సర్టిఫికెట్ వస్తుందని అప్పట్లో కామెంట్స్ వచ్చాయి. అయితే ఇప్పుడు పూర్తి సినిమాకు 'యూ/ఏ' సర్టిఫికెట్ వచ్చిందని, ఎలాంటి కట్స్ సూచించలేదని సమాచారం. టీజర్ చూసి అంచనా వేసిన దానికి భిన్నంగా ఇప్పుడు సెన్సార్ టాక్ వినిపిస్తోంది.

# నితిన్ కొత్త హీరోయిన్ చాలా స్ట్రిక్ట్ అండోయ్..

నితిన్ కొత్త హీరోయిన్ చాలా స్ట్రిక్ట్ అండోయ్.. యంగ్ హీరో నితిన్ కొత్త సినిమా అలియాస్ రుక్మిణి నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఇన్నాళ్లూ ఆ సినిమాలో రుక్మిణి రోల్ లో ఎవరు నటిస్తున్నారనే సస్పెన్స్ ఉండగా.. రీసెంట్ గా దానికి చెక్ పడింది. బాలీవుడ్ నటి ఆఫియా సయ్యద్ ను ఆ మూవీ హీరోయిన్ గా పరిచయం చేస్తూ మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. అయితే అందులో ఆమెను చూపించిన విధానం స్పెషల్ గా నిలిచింది. అందులో రుక్మిణి చాలా స్ట్రిక్ట్ టీచర్ గా కనిపిస్తోంది.పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. నితిన్ హీరోగా నటిస్తున్న ఆ సినిమాను నేచురల్ స్టార్ నాని సమర్పిస్తున్నారు. యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై దీప్తి గంటా రూపొందిస్తున్నారు. దండోరా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఆ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 4న ఆ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పుడు ఆఫియా సయ్యద్ ను రుక్మిణిగా ఇంట్రడ్యూస్ చేశారు మేకర్స్. ఆమె ఓ స్కూల్ లో టీచర్ గా కనిపించారు. అయితే మామూలు టీచర్ లా కాకుండా.. విద్యార్థులను డిసిప్లైన్ లో పెట్టే విషయంలో చాలా స్ట్రిక్ట్ గా ఉంటారు. ఆమెను చూసి విద్యార్థులు భయపడుతుంటారు. ఆమెను ఏకంగా డెవిల్, హిట్లర్, హోంవర్క్ పోలీస్ అని అంతా పిలుచుకుంటారు. దీన్ని బట్టి రుక్మిణి ఎంత స్ట్రిక్ట్ గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. చాశ్రీంశీ =ఘుఽ – 'ఈచీఈ రిటర్న్స్ ' రిలీజ్ డేట్ వచ్చేసింది... చాఽజవతీఅంవఎవత్ విద్యార్థులు వేసిన ఓ బొమ్మను చూసిన రుక్మిణి వెంటనే కోప్పడదు. దానిపై తన పేరు రాసి అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఆ సీన్ ఆమె రోల్ ను ఇంట్రెస్టింగ్ గా




చూపిస్తోంది. మరోవైపు పాఠశాలలో ఖాళీ సమయంలో పుస్తకాలు, నవలలు చదువుతూ కనిపిస్తున్నారు. బయటకు చాలా స్ట్రిక్ట్ గా కనిపించే రుక్మిణికి పుస్తకాలంటే ఇష్టమనే విషయాన్ని కూడా ఆ వీడియోలో చూపించారు. దీంతో ఆమె పాత్రలో మరో యాంగిల్ ఉన్నట్లు తెలుస్తోంది. వీడియోలో ఆఫియా సయ్యద్ లుక్, ఆమె యాక్టింగ్ ఆకట్టుకునేలా ఉన్నాయి. అందంగా కనిపిస్తూనే స్ట్రిక్ట్ టీచర్ రోల్ కు సరిపోయేలా ఉంది. దీంతో తెలుగులో ఆమె ఫస్ట్ మూవీ ఎలా ఉండబోతుందనే ఇంట్రెస్ట్ పెరుగుతోంది. ఇప్పటికే నితిన్ రోల్ ను పరిచయం చేస్తూ విడుదల చేసిన వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు హీరోయిన్ పాత్రను కూడా పరిచయం చేయడంతో సినిమాపై మరింత హైప్ పెరుగుతోంది. సినిమాలో నితిన్ కూడా స్కూల్ లో టీజర్ గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. చాశ్రీంశీ =ఘుఽ – 'రాకా' వల్లే ఆఫర్లన్నీ వదిలేస్తుందా..? మరి స్ట్రిక్ట్ టీచర్ గా కనిపిస్తున్న రుక్మిణి, హీరో మధ్య ప్రేమ ఎలా మొదలవుతుందనే విషయాలు తెలియాలంటే సినిమా విడుదలయ్యే వరకు వేచి చూడాలి.

# పూజా హెగ్డే బర్త్‌డే స్పెషల్..

అందంతో కట్టిపడేస్తున్న బ్యూటీ!

లీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈరోజు తన 36వ పుట్టినరోజును ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. దీఎ: ఘీుఽష్ట్రుబ =వఽఽఎ। 13 రాష్ 2026 4:13 చావీ రాష్ట్రుతీవ: పూజా హెగ్డే బర్త్‌డే స్పెషల్.. అందంతో కట్టిపడేస్తున్న బ్యూటీ! టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈరోజు తన 36వ పుట్టినరోజును ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. టాలీవుడ్ నుంచి కోలీవుడ్, బాలీవుడ్ వరకు తన అందం, అద్భుతమైన డ్యాన్స్‌తో మిలియన్ల మంది అభిమానుల మనసులను గెలుచుకున్న ఈ భామకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా పూజా హెగ్డే ఫ్యాషన్ లుక్స్, విశేషాలు ఇప్పుడు చూద్దాం.. పిక్స్, వీడియోలతో నెట్టింట హంగామా: బర్త్‌డే సందర్భంగా పూజా హెగ్డే షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో బోట్ పై బ్లూ అండ్ వైట్ డ్రెస్సులో దిగిన పిక్స్, నిర్మూహ బ్రాండ్ బేబీ పింక్ గౌనులో మెరిసిన రాయల్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ఇక మినిమలిస్ట్ వైట్ బ్లౌజ్, క్లాసిక్ డెనిమ్ జీన్స్‌లో పూజ ఫ్యాషన్ శైలి 'బ్యూటీ ఇన్ సింప్లిసిటీ'కి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్‌గా నిలిచింది. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. హీరోల స్పెషల్ విషెస్: దుల్కర్ సల్మాన్, వరుణ్ ధావన్ వంటి స్టార్ హీరోలు పూజా హెగ్డేకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలిపారు. రాబోయే 'శ్రీ శ్రీ' చిత్రంలో కలిసి నటిస్తున్న దుల్కర్ సల్మాన్ శుభాకాంక్షలు తెలుపుతూ.. "పూజ కేవలం ఫన్ కో-యాక్టర్ మాత్రమే కాదు, ఒక గ్రేట్ గేమర్, ఆడియోఫైల్, కెమెరాలు, సినిమాలు, మ్యూజిక్ గురించి మాట్లాడే ఫెలో నెర్డ్" అని ప్రశంసించారు. ఇక బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ సరదాగా విషెస్ చెబుతూ తమ బాండింగ్‌ను పంచుకున్నారు.



# 'ఈచీఈ రిటర్న్స్ ' రిలీజ్ డేట్ వచ్చేసింది..

ఈచీఈ రిటర్న్స్ రిలీజ్ డేట్ వచ్చేసింది... 'పెళ్లిచూపులు' సినిమాతో దర్శకుడిగా కెరియర్ ను స్టార్ట్ చేసిన తరుణ్ భాస్కర్ మొదటి సినిమాతోనే నేషనల్ అవార్డు ను అందుకున్నాడు. ఆ తర్వాత చేసిన 'ఈ నగరానికి ఏమైంది' మూవీలో చిన్నప్పటి నలుగురి ఫ్రెండ్స్ ప్రయాణం ఎలా మొదలైంది. వాళ్ల కలలేంటి?వాళ్ల మధ్య వచ్చిన గొడవలేంటి? అనేది ఇప్పటి యూత్ కి కనెక్ట్ అయ్యేలా చాలా క్లారిటీ గా తెరకెక్కించారు. విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, సాయి సుశాంత్ రెడ్డి, వెంకటేష్ కాకుమాను ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ని అందించింది...ఇప్పటికి ఈ మూవీని రిపిటెడ్ గా చూసే ప్రేక్షకులు ఉన్నారు. గత కొన్ని రోజుల క్రితం వరకు తరుణ్ భాస్కర్ ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రేక్షకులు ఈ సినిమాకి సీక్వెల్ ఎప్పుడొస్తుంది అంటూ అతన్ని అడిగేవారు. పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. రిలీజ్ డేట్ క్లారిటీ... నిజానికి తరుణ్ భాస్కర్ డైరెక్షన్ ను పక్కన పెట్టి నటన మీద ఎక్కువగా ఫోకస్ చేస్తున్నాడు. దానికి తగ్గట్టుగానే కొన్ని మంచి క్యారెక్టర్స్ ను చేశాడు. ప్రేక్షకుల్లో ఈ నగరానికి ఏమైంది సినిమా సీక్వెల్ కి ఉన్న క్రేజ్ ను వాడుకుంటూ మరోసారి తను మెగా ఫోన్ పట్టాడు. 'ఈ చీ ఈ రిటర్న్' పేరుతో ఈ మూవీ స్టార్ట్ చేశాడు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్ బ్యానర్స్ మీద ఈ మూవీ తెరకెక్కుతుండటం విశేషం... ఈ సినిమా కోసం కొన్ని నెలలుగా వెయిట్ చేస్తున్న ప్రేక్షకుల నిరీక్షణకు తెరదించుతూ మేకర్స్ నవంబర్ 19వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోందంటు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు... సీక్వెల్ లో విశ్వక్ సేన్, అభినవ్ గోమట్టం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేష్ కాకుమాను ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో కార్తీక్ క్యారెక్టర్ లో కనిపించిన సాయి సుశాంత్ రెడ్డి ఈ మూవీలో చేయడం లేదు. అతని ప్లేసులో శ్రీనాథ్ మాగంటి చేస్తున్నాడు. వివేక్ సాగర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా పాటలు బాగా వచ్చాయని మేకర్స్ కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు.






# రాకా' వల్లే ఆఫర్లన్నీ వదిలేస్తుందా..?

అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న 'రాకా' సినిమాలో దీపికా పదుకునే మెయిన్ లీడ్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. రాకాలో దీపికా కాకుండా మరో ఇద్దరు ముగ్గరు హీరోయిన్స్ కూడా నటిస్తున్నారనే వార్తలు చాలా నెలలుగా వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు అట్లీ అండ్ టీం నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ముఖ్యంగా ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కన్ఫర్మేషన్ రాలేదు. సినిమాలో వారిద్దరి ప్రజెన్స్ దాదాపుగా కన్ఫర్మ్ అని అంతా అంటున్నారు. సినిమా విడుదల సమయంలో అయినా వీరి పాత్రల గురించి ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. అట్లీ సినిమా, అదీ అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో రాకా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కనుక మృణాల్ ఠాకూర్ చిన్న పాత్రలో కనిపించినా మంచి గుర్తింపు వస్తుందనే విశ్వాసంతో ఉన్నట్లు తెలుస్తోంది.– జాన్వీ-రష్మిక తర్వాత మార్ఫింగ్ వేధింపుల బాధితురాలు మృణాల్ ఠాకూర్ కొత్త సినిమా... ఇటీవల ఒక మీడియా చిట్‌చాట్‌లో మృణాల్ తన కొత్త ప్రాజెక్ట్‌ల గురించి స్పందించింది. కొత్తగా ఈ మధ్య కాలంలో సినిమాలకు ఓకే చెప్పలేదు. అంతకు ముందు కమిట్ అయిన సినిమాలనే చేస్తున్నాను. మంచి కథల కోసం వెయిట్ చేస్తున్నాను, తప్పకుండా ఈసారి మంచి కథతో, మంచి పాత్రతో రావాలని అనుకుంటున్నాను అని మృణాల్ చెప్పుకొచ్చింది.

# మరో మిస్టిక్ థ్రిల్లర్ లో ఆది సాయి కుమార్...

క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి మెప్పిస్తున్న నటుడు సాయికుమార్... తన తనయుడిగా ఇండస్ట్రీ కి ఎంట్రీ ఇచ్చిన 'ఆది సాయికుమార్' మొదటి మూవీతోనే ఆకట్టుకున్నాడు. మరో మిస్టిక్ థ్రిల్లర్ లో ఆది సాయి కుమార్... హీరోగా, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి మెప్పిస్తున్న నటుడు సాయికుమార్... తన తనయుడిగా ఇండస్ట్రీ కి ఎంట్రీ ఇచ్చిన 'ఆది సాయికుమార్' మొదటి మూవీతోనే ఆకట్టుకున్నాడు. కెరియర్ మొదట్లో వరుసగా లవ్ స్టోరీలను చేస్తూ కొన్ని సక్సెస్ లను సాధించాడు. మధ్యలో ఆయన చేసిన సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేకపోయాయి. దాంతో ఆయన జానర్ మార్చి గత సంవత్సరం 'శంభాల' అనే మిస్టిక్ థ్రిల్లర్ తో




ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. చాలా రోజుల తర్వాత ఆది సాయికుమార్ కి హిట్ రావడంతో అతని అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి క్రమంలోనే ఇప్పుడు ఆయన మరో మిస్టిక్ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.. పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. త్రిశూల్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రశాంత్ జి రుద్రప్ప ప్రొడ్యూసర్ గా ప్రొక్షన్ నెంబర్ 3 పేరుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీ రూపొందుతుంది. రీసెంట్ గా ఈ మూవీ నుంచి ఒక పోస్టర్ రిలీజ్ అయింది. 'నవరసన్' దర్శకత్వంలో ఎక్స్ట్రార్డినరీ విజువల్స్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v ), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.